క్లుప్తంగా

సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



గద్వాల అర్బన్: వచ్చే నెల 2నుంచి జిల్లా కేంద్రంలోని సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ ధర్మకర్తలు విక్రం సింహారెడ్డి, సుహాసిని రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. 2వ తేదీన పుణ్యాహవాచనం, అంకురారోహణం, ధ్వజారోహణ పూజ, హోమం, కల్యాణోత్సవం ఉంటుందని తెలిపారు. 3న నిత్య హోమం, రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర మంత్రులను కలిసిన ఏఐసీసీ కార్యదర్శి



అలంపూర్: రాష్ట్ర మంత్రులను ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కలిసినట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం ప్రజా పాలన సమీక్షా సమావేశానికి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా కార్యదర్శి వేముల శ్యామ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవిలు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.

టీబీ బాధితుల వివరాలు నమోదు చేయండి

రాజోళి: ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయాలని టీబీ సూపర్‌వైజర్ జయప్రకాష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాలకు వెళ్లి టీబీ వ్యాధి వివరాల సేకరణపై సిబ్బందితో మాట్లాడారు. శిశువులకు, గర్భిణీలకు టీకాలు తప్పకుండా వేసేలా ఆశా లు, ఏఎన్‌ఎంలు ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో టీబీ వ్యాధిపై ప్రత్యేక శ్రద్ధతో వ్యాధిగ్రస్తులను గుర్తించి వారి వివరాలు తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు. వారికి ప్రభుత్వం నుండి అందించే మందులు, ఆర్థిక సహాయం వివరాలను తెలియచేసి వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల ఫర్నిచర్ చోరీ



అయిజ: మండలంలోని మేడికొండ ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో ఫర్నిచర్ చోరీకి గురికావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమేష్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. పాఠశాలకు సెలవులు ఇచ్చిన సమయంలో కొందరు ఆకతాయిలు పాఠశాలకు వెళ్లి తా ళాలు, తలుపులు పగులగొట్టడం, గ దుల్లోని ఫర్నిచర్, ఫ్యాన్లు ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

నేడు బీచుపల్లిలో సీతారాముల కల్యాణం

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని కోదండరామస్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం గం. 10.30 లకు సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ సురేందర్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణ వేడుకను కనులారా తిలకించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

పేదలందరికీ న్యాయం

గద్వాల అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలందరికి న్యాయం జరుగుతోందని, ప్రజాపాలనలో భాగంగా ఆరుగ్యారంటీలకు గురువారం నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, జిల్లా కేంద్రంలోని రాజీవ్‌సర్కిల్‌లో నేడు (గురువారం) ఉదయం 8గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో శంకర్, మధుసూదన్ బాబు, నల్లారెడ్డి, ఇసాక్, ఆనంద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలన షురూ

- గ్రామాలు, మున్సిపాల్టీల్లో గ్రామ సభలు
- ఆరు గ్యారంటీలకు లబ్ధిదారుల ఎంపిక
- బృందాలుగా అధికారుల సభలు
- ఆధార్, రేషన్ జిరాక్స్ తప్పనిసరి



అలంపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నరసయ్య

అలంపూర్: మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తామని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ప్రజా పాలన విధి విధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అలంపూర్ మున్సిపాలిటీలో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదిన 9వ వార్డు లోని ఇమాంపురం పంచాయతీ భవనం, బీసీ కాలనీలో రెండు చోట్ల వార్డు అధికారి రామకృష్ణ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. 8వ వార్డులో 29న వార్డు అధికారి నితీష్‌కుమార్ న్యూప్లాట్స్‌లోని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తారు. 7వ వార్డులో వార్డు అధికారి రహమతుల్లా అక్బర్‌పేటలోని మఠం వద్ద, 30న 6 వార్డులో అధికారి రామచంద్రుడు సుభాష్ చంద్రబోస్ కట్ట వద్ద, 30న 5వార్డులో అధికారి నరసింహ సంత మార్కెట్ కాలనీలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. జనవరి 2న 4వ వార్డులో అధికారి శేక్షావలి కట్టలపేటలోని రచ్చబండ వద్ద, జనవరి 2న 3వ వార్డులో అధికారి రామక్రిష్ణ పోస్టు ఆఫీస సమీపంలో, జనవరి 3న 2వ వార్డులో అధికారి యాదగిరి సంతోష్ నగర్‌లోని ఎస్సీ కమ్యూనిటి హాల్, జనవరి 3వ తేది 1వ వార్డులో అధికారి అంజనేయుడు అంబేద్కర్ నగర్‌లోని ఎస్సీ క మ్యూనిటీ హాల్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. జనవరి 4న 10వ వార్డులో అధికారి కృష్ణ పాత మున్సిపల్ భవనంలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. సమావేశంలో జూనియర్ అసిస్టెంట్లు అహ్మద్ షరీఫ్, వార్డు ఆఫీసర్లు నారాయణ, రామకృష్ణ, మద్దిలేటి పాల్గొన్నారు.

గట్టు: గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బృందం తహసీల్దార్ ధనుంజయ ఆధ్వర్యంలో 28న తుమ్మలచెరువు, బస్వాపురం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండో బృందం ఎంపీఓ మహేష్ ఆధ్వర్యంలో చమన్‌ఖాన్‌దొడ్డి, మల్లంపల్లి గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.



అయిజలో దరఖాస్తులు అందజేస్తున్న సిబ్బంది

మానవపాడు: ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ రమణారావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో ఉంటుందని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు రేషన్‌కార్డు, ఆధార్ జిరాక్స్ జత చేయాలని, రేషన్‌కార్డు లేకుంటే ఆధార్‌కార్డు జతచేయాలని పేర్కొన్నారు.

కేటీదొడ్డి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా మండంలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహ్మద్ అజార్ మొహిద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. 28న మైలగడ్డ, రంగాపురం, గువ్వలదిన్నె, పూజారితండా, 29న గంగన్‌పల్లి, ఇర్కిచేడు, 30న పాతపాలెం, నందిన్నె, జనవరి 2న ఈర్లబండ, వెంకటాపురం, కుచినెర్ల, 3న పాగుంట, చింతలకుంట, 4న సోంపురం, సుల్తాన్‌పురం, కేటీదొడ్డి, తూర్పుతండా, 5న ఈసర్లపాడు, కొండాపురం, 6న ఉమిత్యాల, ఉమిత్యాలతండా, మల్లాపురం, మల్లాపురంతండా గ్రామాల్లో నిర్వహించనున్నారు.

అయిజ: రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 5 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను బుధవారం పట్టణంలోని కాలనీల్లో అధికారులు ఇంటింటికి తిరిగి అందజేశారు. తహసీల్దార్ షహీదాబేగం, ఎంపీడీఓ సాయి ప్రకాష్ మాట్లాడారు. దరఖాస్తు ఫారాలను నింపి ఆయా గ్రామాల్లో, వార్డుల్లో అధికారులకు అందజేయాలని సూచించారు.

రాజోళి: ప్రజాపాలనకు అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీఓ గోవిందు రావ్ తెలిపారు. గురువారం పడమటి గార్లపాడు, తూర్పుగార్లపాడు గ్రామాల్లో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహిస్తామని తెలిపారు.

ఎర్రవల్లిచౌరస్తా: అభయహస్తం ద్వారా గురువారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రజా పాలన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాఘవ తెలిపారు. మొదటిరోజు ఇటిక్యాల మండలంలోని గోపల్‌దిన్నె, మొగిలిరావుల చెర్వు, ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి, బట్లదిన్నెలో సభలను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకోనున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన ప్రత్యేక అధికారులు, ఇన్‌చార్జిల వివరాలిలా..

మండలం	ఇన్‌చార్జ్‌లు /సెల్ నం.	ప్రత్యేక అధికారి /సెల్ నం.
గద్వాల	నరేందర్, తహసీల్దార్- 9000101492 చెన్నయ్య ఎంపీఓ-9440551182	వెంకటేశ్వర్లు, జిల్లా వెటర్నరీ అధికారి 7337396438
గట్టు	ధనుంజయ తహసీల్దార్-9000101494, మల్లేష్, ఎంపీఓ -9000782420	సుబ్రమణ్యం, ఎస్‌డీసీ 9052697333
కేటీదొడ్డి	సరితరాణి, తహసీల్దార్ -9000101514 మొహినుద్దీన్, ఎంపీడీఓ-9281481960	వెంకటేశ్వర్‌రావు, ఈఈ 7337393077
మల్దకల్	హరికృష్ణ, తహస్లీల్దార్- 9000101493 కృష్ణయ్య, ఎంపీడీఓ -8008901089	వెంకట్‌రెడ్డి, ప్రత్యేక అధికారి 9989129501
ధరూరు	వాహీదఖటూన్, తహసీల్దార్-9000101523 అబ్దుల్ జబ్బార్ ఎంపీడీఓ-9281481924	రమేష్‌బాబు, ఈడీ 9441626339
అలంపూర్	మంజుల తహసీల్దార్-9000101496 చంద్రకళ ఎంపీఓ-6304653182	యాదగిరి, జిల్లా పరిశ్రమల అధికారి 9440370950
ఉండవెల్లి	వెంకట్‌రావ్ తహసీల్దార్-9000101443 ఆంజనేయరెడ్డి ఎంపీడీఓ-9618139424	భీమేశ్వర్‌రావు, ఈఈ 9100122241
మానవపాడు	జుబేర్, తహసీల్దార్-9000101498 రమణరావు ఎంపీడీఓ - 8008901100	నాగేంద్రం ఏడీ 7989414716
ఇటిక్యాల	వెంకటేశ్వర్లు, తహసీల్దార్-9000101499 రాఘవ ఎంపీడీఓ -7993978166	విజయకుమార్, ఈఈ 9494483008
అయిజటౌన్	సాహెదాబేగం, తహసీల్దార్9000101495 సాయిప్రకాష్ ఎంపీడీఓ -7396130064	షకీలాబాను, జిల్లా మత్స్యశాఖ అధికారి 9490398463
వడ్డేపల్లి	జ్యోతి, తహసీల్దార్-9000101497 రవీందర్ ఎంపీడీఓ-9441828478	ముషాయిదాబేగం,డిప్యూటీ సీఈఓ 9866013914
రాజోలి	శ్రీనివాస్‌జోషి తహసీల్దార్-9000901441 గోవింద్‌రావు, ఎంపీడీఓ- 9441828478	ప్రసాద్‌రావు, జిల్లా సహకార శాఖ అధికారి 9100115705
ఎర్రవల్లి	నందిని, తహసీల్దార్-8374729919, భాస్కర్ ఎంపీఓ-6303064967	చంద్రకళ ఆర్డీఓ 9000101502

కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం



అలంపూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

అలంపూర్: కలిసికట్టుగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని నాయకులు తీర్మానించారు. అలంపూర్ పట్టణంలోని ఫంక్షన్ హాల్లో బీఆర్‌ఎస్ మండలం, మున్సిపాలిటీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జయరాముడు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 వ తేదీ నుంచి ప్రజా పాలనలో భాగంగా సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించనుండటంతో ఈ అంశాలపై చర్చించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్రామయ్య శెట్టి, సదానందమూర్తి, శేక్ హుసేన్ వలి, రుక్ముద్దీన్, నాగరాజు ఉన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అబ్రహం

ఎర్రవల్లిచౌరస్తా: కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని మాజీ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే ప్రజా పాలన కార్యక్రమం, అభయహస్తం ద్వారా అందించే ఆరు గ్యారంటీ పథకాల గురించి నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ప్రజా పాలనపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్క రూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కట్టుగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నీలిశ్రీను, యు వరాజు, మద్దిలేటి, లోకారెడ్డి, ఈదన్న, సురేష్, బజారి, శివన్న ఉన్నారు.

కొనసాగుతున్న వ్యాధి నిరోధక టీకాలు



పందులకు టీకాలు వేస్తున్న వెటర్నరీ సిబ్బంది

అయిజ: పందులకు క్లాసికల్ స్వైన్ ఫీవర్ రాకుండా నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తున్న టీకాల కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం పట్టణంలోని 60 పందులకు వెటర్నరీ సిబ్బంది టీకాలు వేశారు. పందుల పెంపకందారులు వారు పెంచుకుంటున్న పందులకు తప్పకుండా టీకాలు వేయించాలని, టీకాలు వేయిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ స్వరూపారాణి తెలిపారు. జ్వరం, శక్తి హీనత, ఆకలి లేకపోవడం, శరీరంలోపల రక్త స్రావం వలన పందులు ఆకస్మిక మ రణం చెందుతాయని తెలిపారు. కళ్లు ఎర్రబడడటం, విరోచనాలు సీఎస్‌ఎఫ్ లక్షణాలుగా గుర్తించాలని తెలిపారు. అడవి పందుల ద్వారా మామూలు పందులకు వ్యాధి సోకుతుందని, వ్యాధి సోకిన పందులు నుంచి ఇతర పందులను దూరంగా ఉంచాలన్నారు. పంది మాంసం, కళేబరాల రవాణా ద్వారా ఇతర ప్రాంతాలకు వ్యాధి సోకే అవకాశం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఎస్‌ఏ గిడ్డయ్య, ఓస్ మధు, ఎండీ సాహెబ్ పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ



అలంపూర్: ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే విజయుడు బుధవారం పరామర్శించారు. అయిజ మండలం వేణిసోంపురం గ్రామానికి చెందిన నిరంజీ రోడ్డు ప్రమాదానికి గురై మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వీరితో పాటు మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, రఘురెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని కోదండాపురం గ్రామానికి చెందిన రాముడు అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నారాయణ నాయకుడు, సుధాకర్‌రెడ్డి, సుంకన్న ఉన్నారు.

కస్తూర్బాలో రికార్డుల పరిశీలన



మానవపాడు: విద్యార్థులకు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని డీఐఈఓ హృదయ రాజ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాను తనిఖీ చేశారు. కేజీబీవీలో రికార్డులను పరిశీలించారు. 20 మందితో విద్యార్థులతో మాట్లాడి సిలబస్, క్లాస్ రూంలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారో ఆరా తీశారు. ఉపాధ్యాయులతో చర్చించి సూచనలు చేశారు. కార్యక్రంలో ఎస్‌ఓ అనురాధ, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ప్రత్యేక పూజలు



ఉండవెల్లిలో పూజలు చేస్తున్న స్వాములు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. బుధవారం శబరికి వెళ్లి వచ్చిన అయ్యప్ప మాలధారులు మాలలు తీశారు. అర్చకులు ఆంజనేయ శర్మ, గురుస్వాములు దామోదర్ రెడ్డి, పాల్గొన్నారు.

రాజోళి: మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భ్రమరాంబ ఆదివేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తరాలు, శరణు ఘోషలు చేశారు.

కోతుల బెడదకు దుకాణాలు బంద్



దుకాణాల ముందు ఉన్న కోతులు

ఉండవెల్లి: మండల కేంద్రంలో కోతుల బెడదకు దుకాణాలు బంద్ అయ్యాయి. కోతులు రెండు వర్గాలుగా ఏర్పడి దాడులు చేసుకుంటూ దారిలో వెళ్లే వారిపైకి దాడి చేస్తున్నాయి. కిరాణ దుకాణాలు, చికెన్ దుకాణాల యజమానులే వాటి దెబ్బకు భయపడి షాపులు బంద్ చేశారు. కొద్దిసేపటికి వాటిని కర్రెలతో, రాళ్లతో భయపడించి దూరంగా తరిమారు. ఆ తర్వాత దుకాణాలు తెరిచుకున్నారు. కోతులు పట్టించాలని దుకాణయజమానులు గతంలో చందాలు వేశారు. మరికొందరు కోతులు ఉండాలని వాధించడంతో చర్చలు నడుస్తూనే ఉన్నాయి. ఏమి జరుగుతుందో వేచి చూడాలని ప్రజలు పేర్కొంటున్నారు.

మిట్టదొడ్డిలో సందెరాళ్ల పోటీలు



విజేతలకు నగదు అందజేస్తున్న నాయకులు

గట్టు: మండలంలోని మిట్టదొడ్డిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం సందెరాళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది ఔత్సాహికులు హాజరయ్యారు. మొదటి బహుమతి రూ.10,016లు కర్ణాటకలోని నాగందొడ్డికి చెందిన ప్రతాప్ దక్కించుకున్నారు. ద్వితీయ బహుమతి రూ.6,016లు కర్ణాటకలోని కుక్కనూర్‌కు చెందిన అంపయ్య దక్కించుకున్నారు. తృతీయ బహుమతి రూ.4,016లను మిట్టదొడ్డికి చెందిన ఉరుకుందు దక్కించుకోగా, నాలుగో బహుమతి రూ.1016లను బల్గెరకు చెందిన హనుమంతు గెలుపొందారు. విజేతలకు సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు బహుమతులను అందజేశారు. నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గెలుపు కోసం చివరి దాకా పోరాడాలి

గట్టు: గెలుపు కోసం జట్టులోని ప్రతి సభ్యుడు చివరి దాకా పోరాడాలని గ్రామ సర్పంచు ధనలక్ష్మి క్రీడాకారులకు సూచించారు. బుధవారం ఇందువాసిలో క్రిస్మస్ సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్‌ను గట్టు సర్పంచు ధనలక్ష్మి కాంట్రాక్టర్ కృష్ణమూర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని తెలిపారు. స్నేహ పూర్వక వాతావరణంలో పోటీలు నిర్వహించుకోవాలన్నారు. ప్రతి జట్టు గెలుపు కోసం చివరి దాకా పోరాటం చేయాలని, అలా పోరాడి దక్కించుకున్న విజయం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. సమిష్టిగా ఆడితేనే విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, గురుపాద, నాగరాజు, వసంతు, కుర్వ రమేష్, తిమ్మప్ప, నర్సింహులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

మృత్యుఘంటికలు

- ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు
- కంచెలేక తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు




కుర్వపల్లిలో ప్రధాన రహదారిపై కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

గద్వాల అర్బన్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. నియంత్రికలను ఆరడుగుల ఎత్తులో ఏర్పాటు చేయాలి. అయితే నివాసాలు, రహదారులపై ఉన్న వాటికి కంచె తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. గద్వాల మండలంలో అనేక గ్రామాల్లో ఇందుకు భిన్నంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కవచంలా ఉండే కంచెలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారిపోతున్నాయి.

రహదారుల పక్కనే..

గద్వాల మండలంలోని గద్వాల, చెనుగోనిపల్లి, కుర్వపల్లి, పరుమాల, కొత్తపల్లి, గుంటిపల్లి, తుర్కోనిపల్లి, ముల్కాల్‌పల్లి తదితర గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు కరువయ్యాయి. రహదారుల పక్కనే రక్షణ లేకుండా ఏర్పా టు చేయడంతో ప్రమాదకరంగా మృత్యుఘంటికలుగా మారుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు చేతికందెంత కిందకు ఉంచడంతో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ముళ్లపొదలు, తీగజాతి మొక్కలు అల్లుకోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మరోవైపు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మేకలు, పశువులు మేతకు వెళ్లిన క్రమంలో విద్యుదాఘాతానికి గురై అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో స్తంభాలకు చిన్నపాటి ట్రాన్స్‌ఫార్మర్లకు కనెక్షన్లు ఇవ్వడంతో తీగలు సైతం కిందకు వేళాడుతున్నాయి. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరిగితే గానీ అధికారులు పట్టించువడంలేదని ఆయా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్ల కొమ్మలు తీగలను ఆక్రమించినా పట్టించుకోవడం లేదు. పంట పొలాల్లో విద్యుత్ తీగలకు సైతం చెట్లు అల్లుకోని తీగలు తెగిపోవడం విద్యుత్ అంతరాయం ఏర్పడినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి పెట్టడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలను ఏర్పాటు చేసి, తీగలకు అల్లుకున్న చెట్లను కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం..



పట్టణంలో చాలా వరకు ఐదు ఫీట్ల ఎత్తు దిమ్మెలు నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం. గ్రామాల్లో కొన్ని చోట్ల కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. మరికొన్ని చోట్ల రోడ్డు ఎత్తు ఉండడంతో అవి కొంత లోతుగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. వీటిపై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. బడ్జెట్ రాగానే కంచెల ఏర్పాటుకు చర్యలు చేపడుతాం.

– రమేష్‌బాబు, ఏడీఈ, గద్వాల